RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టైమ్స్ దిన పత్రిక

మూర్ఖులకు ఇచ్చే
అత్యద్భుతమైన సమాధానం
మౌనం.!!

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 292
గురువారం, అక్టోబర్ 08, 2026 , పేజీలు - 4 వెల : 2/-

### మూసీ రివర్‌ఫ్రంట్‌లో భారీ

# అభివృద్ధి పనులు

## రూ.1,108 కోట్లకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్




**హైదరాబాద్, అక్టోబర్ 7:** మూసీ రివర్‌ఫ్రంట్‌లో భారీ అభివృద్ధి పనులకు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మంచిరేవుల ఓంకారేశ్వర స్వామి ఆలయ సముదాయ అభివృద్ధితో పాటు ఆరు లేన్ల రహదారి నిర్మాణానికి కలిపి రూ.1,108.27 కోట్లకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులను జారీ చేసింది. ఈ మేరకు ద్వారా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మంచిరేవులలో ఓంకారేశ్వర స్వామి ఆలయ సముదాయ అభివృద్ధి పనులకు రూ.948.65 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. ఆలయ సముదాయంలో రాజగోపురాలు, యాగశాల, పుష్కరిణి తదితర నిర్మాణాలు చేపట్టనున్నారు. అలాగే ఆరు లేన్ల రహదారి నిర్మాణానికి మరో రూ.159.62 కోట్లు కేటాయించింది. 30 మీటర్లు.. 100 అడుగుల వెడల్పుతో ఆరు లేన్ల రోడ్డును నిర్మించనున్నారు. ఇస్తానా విల్లాస్ నుంచి కీర్తి వెస్ట్‌విండ్ విల్లాస్ వరకు సుమారు 2.50 కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించనున్నారు. ఈ ఆరు లేన్ల రహదారి గ్రేహౌండ్స్, యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రాంతాలకు అనుసంధానం కానుంది. అలాగే మూసీ రివర్‌ఫ్రంట్ రోడ్ నెట్‌వర్క్‌తో ఓంకారేశ్వర ఆలయ సముదాయానికి మెరుగైన కనెక్టివిటీ కల్పించనున్నారు.మరో కీలక నిర్ణయం మూసీ ప్రాజెక్ట్‌లో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. మంచిరేవుల కమిటీని ఏర్పాటు చేసింది. రూ.700 కోట్ల ఆలయ ప్రాజెక్ట్‌కు టెక్నికల్ కమిటీ సాంకేతిక మార్గదర్శకత్వం అందించనుంది. డిజైన్లు, డీపీఆర్‌లు, రేట్లు, టెండర్లపై కమిటీకి కీలక బాధ్యతలు అప్పగించారు

### సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌తో మోదీ

# రాజీనామా చేయించాలి

**● రాహుల్ గాంధీ బిల్లీలో ప్రజాస్వామ్యయుతంగా చేపట్టిన ఆందోళనను అడ్డుకోవడం మోదీ, అమిత్ షా నిరంకుశత్వానికి నిదర్శనమని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు.**



**న్యూ ఢిల్లీ :**దిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ రాహుల్‌గాంధీ ప్రజాస్వామ్యయుతంగా చేపట్టిన ఆందోళనలను అడ్డుకోవడం మోదీ, అమిత్ షా నిరంకుశత్వానికి నిదర్శమని మండిపడ్డారు. పోలీసులు అరెస్టు చేసిన రాహుల్, ప్రియాంకలను కలిసేందుకు యత్నించిన రేవంత్‌రెడ్డి, కేరళం సీఎం సతీశన్‌లను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల చర్యను రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో తప్పుపట్టారు.”ఇది కాంగ్రెస్ సమస్య కాదు, ఈ దేశ ప్రజల సమస్య అందుకే ప్రధాని మోదీ మీరు భావోద్వేగానికి గురికాకండి. జ్ఞానేశ్‌కుమార్‌తో రాజీనామా చేయించండి. రాజ్యాంగాన్ని కాపాడేందుకు, పేద ప్రజలు ఓటు వేసేందుకు ఈ ఎన్నికల సంఘాన్ని ఉపయోగించండి. లేకపోతే ఈ ఉద్యమం ఆపేది లేదు. రాహుల్‌గాంధీ నాయకత్వంలో రోడ్డు నుంచి పార్లమెంట్ దాకా, ఏం జరిగినా సరే, మేము నిశ్శబ్దంగా కూర్చోం. కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు ఇండియా కూటమి నేతలంతా రోడ్ల మీదకు వస్తారు. అందుకే మేం డిమాండ్ చేస్తున్నాం, జ్ఞానేశ్‌కుమార్‌తో నరేంద్ర మోదీ రాజీనామా చేయించాలి” – రేవంత్ రెడ్డి, తెలంగాణ సీఎంసర్?ను తక్షణమే నిలిపివేయాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజల ఓటు హక్కును ఈసీ హరిస్తోందని, ఎస్సీ, ఎస్టీ, ఆదివాసీ, మైనారిటీ ఓట్ల టార్గెట్‌గా కుట్ర జరుగుతోందని ఆరోపించారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేసే వరకు పోరాడతామని స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలవడానికి ఈడీ, సీబీఐని వాడేవారని, ఇప్పుడు ఈసీని ప్రయోగిస్తున్నారని సీఎం విమర్శించారు. రాహుల్‌గాంధీకి మద్దతుగా జగ్గారెడ్డి దీక్షరాహుల్‌గాంధీకి మద్దతుగా దీక్ష చేపడతానన్న కాంగ్రెస్ పార్టీ నేత జగ్గారెడ్డి తెలిపారు. బీజేపీ, ఈసీకి వ్యతిరేకంగా రాహుల్ పోరాటం చేస్తున్నారన్న జగ్గారెడ్డి రాహుల్‌కు మద్దతుగా కాంగ్రెస్ కార్యకర్తలు రోడ్డుపైకి వచ్చి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. రాహుల్ ఎన్ని రోజులు పోరాటం చేస్తే అన్ని రోజులు దీక్ష చేపడతాని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

### త్వరలో బీజేపీలో కీలక పదవి అంటూ ప్రచారం బండి సంజయ్ నోట

# ఆసక్తికర మాటలు!



**హైదరాబాద్:**కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కు త్వరలో తెలంగాణ బీజేపీలో కీలక బాధ్యతలు అప్పగించనున్నారనే ప్రచారం జరుగుతున్న వేళ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ తనకు ఎన్నో పదవులు, అవకాశాలు ఇచ్చిందని చెప్పారు. తాను పదవుల కోసం పాకులాడే వ్యక్తిని కాదన్నారు. పార్టీ ఏ బాధ్యత అప్పగించినా శిరసావహిస్తానని, కార్యకర్తగా పార్టీ కోసం పనిచేస్తానని స్పష్టం చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవను పురస్కరించుకుని బీజేపీ కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో ‘సేవా జ్యోతి’ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బండి సంజయ్.. కేసీఆర్ భూ వివాదాలపై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పడం అంతా డ్రామానేనని విమర్శించారు. బీఆర్ఎస్ అవినీతిపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్‌కు లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలపై పోరాడే సత్తా బీఆర్ఎస్‌కు లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందాలు ఉన్నాయని ఆరోపించారు. ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ సహా విపక్షాలు చేస్తున్న విమర్శలపై బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. ‘ఓట్ చోరీ, సీట్ చోరీ’ పేటెంట్ కాంగ్రెస్‌కే ఉందని ఆరోపించారు. 1946లో కాంగ్రెస్ పీసీసీలన్నీ సర్దార్ పటేల్ ప్రధాని కావాలని ప్రతిపాదించినా.. నెహ్రూను ప్రధాని చేశారని విమర్శించారు. దేశంలో బోగస్ ఓట్లు ఉన్నాయని కాంగ్రెస్సే చెప్పిందని, వాటిని తొలగిస్తుంటే ఎందుకు అభ్యంతరం చెబుతోందని ప్రశ్నించారు.ప్రధాని మోదీకి ఓటు, సీటు చోరీ చేయాల్సిన అవసరం లేదన్నారు. కుటుంబం, బినామీ ఆస్తులు, వారసత్వ రాజకీయాలు ఆయనకు అవసరం లేదని చెప్పారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా మోదీ పనిచేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో అక్రమ చొరబాటుదారుల ఓట్లపై కూడా బండి సంజయ్ ఆరోపణలు చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోనే 30 వేలకు పైగా రోహింగ్యాల ఓట్లు ఉన్నాయని అన్నారు.

### దిల్లీలో మరోసారి

# ఉద్రిక్త వాతావరణం



**న్యూ ఢిల్లీ :**

దిల్లీలో మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా విపక్ష ఇండీ కూటమి ఎంపీలు మరోసారి ఆందోళన చేపట్టారు. మొదట ఓ హోటల్‌లో సమావేశమైన నేతలు, తర్వాత బస్సులో ఎన్నికల సంఘం కార్యాలయానికి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, మోదీ సర్కార్ రాజ్యాంగాన్ని అవమానిస్తోందని ఆరోపించారు. ఈసీ అరాచకాలను దేశం మట్టుత్తం ప్రచారం చేస్తామన్న ఆయన, కేంద్ర ప్రభుత్వ బెదిరింపులకు తలొగ్గేది లేదని తెలిపారు. జజుజ జ్ఞానేశ్‌కుమార్ వెంటనే రాజీనామా చేయాల్సిందేనని స్పష్టం చేశారు. మంగళవారం ఈసీని కలుద్దామని 300 మంది ఎంపీలం వెళ్లామన్న రాహుల్‌గాంధీ, తమను పోలీసులు అడ్డుకున్నారని తెలిపారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌కు పదవిలో కొనసాగే అర్హత లేదన్న రాహుల్, ఆయన రాజీనామా చేసేవరకూ పోరాటం కొనసాగిస్తాన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తనపై పెట్టే కేసులను పతకాలుగా భావిస్తానని తెలిపారు.లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు ఈసీని కలవాలనుకున్నాం. కానీ వారు మమ్మల్ని కలవడానికి నిరాకరించారు. దిల్లీ పోలీసులు మమ్మల్ని అడ్డుకుని అక్కడ నిరసన తెలపడానికి వీల్లేదని చెప్పారు. అయితే, ఈ రోజు మేము నిర్ణీత నిరసన స్థలమైన ‘జంతర్ మంతర్’కు వెళ్లి ఆందోళనకు దిగుతాం. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌కు పదవిలో కొనసాగే అర్హత లేదు. జంతర్‌మంతర్ వద్ద కూర్చుని దేశానికి ఒక విషయాన్ని స్పష్టం చేయాలనని అనుకుంటున్నాం.

# ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రస్థానంపై ఏపీ కేబినెట్ అభినందన తీర్మానం



**అమరావతి, అక్టోబరు 7 :**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ సమావేశం (బుధవారం) సచివాలయంలో జరిగింది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలను ఆమోదించారు. 12 అజెండా అంశాలకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. కేబినెట్ అజెండా పూర్తి అయినా వెంటనే ఇతర అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ 25 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా అభినందనలు తెలుపుతూ ఏపీ మంత్రి మండలి తీర్మానం ప్రవేశపెట్టింది. మోదీ పరిపాలనను ప్రశంసిస్తూ సీఎం, మంత్రులు మాట్లాడారు. మోదీ పరిపాలనను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు ప్రశంసించారు. ఆయనను అభినందిస్తూ చేసిన రెండు పేజీల తీర్మానాన్ని చదివి మంత్రి నారా లోకేశ్ వినిపించారు. సీఎంగా, ప్రధానిగా 25 ఏళ్లు పనిచేసి ప్రజలను మెప్పించడం సామాన్యమైన విషయం కాదని సీఎం చంద్రబాబు ప్రశంసల వర్షం కురిపించారు. మనం కూడా 25 ఏళ్లు వరుసగా పాలనలో ఉండలేకపోయామని ప్రస్తావించారు. కొంతమంది సీఎంగా 25 ఏళు తీసుకురాలేకపోయారని చెప్పుకొచ్చారు. కానీ జనాన్ని మెప్పించి పరిపాలన చేయడమే గాకుండా సంస్కరణలు కూడా చేసి జనాన్ని మోదీ ఒప్పించారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వాధిపతిగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రధాని మోదీకి అభినందనలు తెలుపుతూ ఏపీ కేబినెట్ ప్రత్యేక తీర్మానం ఆమోదించిందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ప్రధాని మోదీ పాలనా సంస్కరణలు, కట్టుబాట్లను స్ఫూర్తిగా తీసుకుని ఆయా జిల్లాల అభివృద్ధికి కృషి చేయాలని మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారని అన్నారు.

# యాదాద్రి పవర్ ప్లాంట్ పాపం ఎవరిది..

## రూ.40,000 కోట్ల భారం ఎవరిదని ప్రశ్న!

**హైదరాబాద్, అక్టోబర్ 7:** ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పెరిగిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. పీక్ డిమాండ్ 19, 892 మెగావాట్స్‌కు పెరిగిందని.. అయినా కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పారు. అభినందించాల్సింది పోయి కొందరు అదే పనిగా విమర్శిస్తున్నారని.. అబద్దాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అప్రతిష్ట పాలు చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పదేళ్లు మంత్రిగా ఉన్న హరీశ్‌రావు ఇలా మాట్లాడటం సరికాదని విమర్శించారు. జెన్‌కో, ట్రాన్స్‌కోను ప్రైవేటుపరం చేస్తారని కొందరు రాస్తున్నారని.. దాన్ని మరికొందరు ప్రచారం చేస్తున్నారన్నారు. తెలంగాణ మీద ప్రేమ ఉంటే నష్టం చేసే ప్రచారం మానాలని హితవుపలికారు. విద్యుత్ సరఫరాపై ప్రతిపక్షాలు బురదజల్లి రాజకీయ లబ్ధిపొందాలని చూస్తున్నారని విమర్శించారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలన్నారు. తమకు రాజకీయాల లబ్ధి కంటే రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు ముఖ్యమని స్పష్టం చేశారు.యాదాద్రి పవర్ ప్లాంట్ భారం పాపం ఎవరిదని భట్టి ప్రశ్నించారు. ఎక్కడైనా కోల్ లింకేజి చేసుకుని థర్మల్ పవర్ ప్లాంట్ పెడతారని.. సింగరేణి నుంచి కోల్ సరఫరా చేయిస్తామని చెప్పి యాదాద్రి ప్లాంట్ మొదలు పెట్టారని గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కానీ దానికి కావాల్సిన +9 కోల్ సింగరేణి వద్ద లేదని అన్నారు. అయినా తప్పుడు సమాచారం ఇచ్చి ప్రాజెక్ట్ మొదలు పెట్టారని ఆరోపించారు. యాదాద్రికి ప్రతి ఏటా 14 మిలియన్ టన్నుల కోల్ అవసరమని.. 7 మిలియన్ టన్నుల కోల్ సింగరేణి నుంచి సరఫరా చేస్తామని ఎంఓయూ చేశారని గుర్తుచేశారు. మరో 50శాతం కోల్ ఇంపోర్ట్ చేసుకుంటామని అన్నారని తెలిపారు.



### తెలంగాణను అత్యుత్తమ పెట్టుబడి

## గమ్యస్థానంగా తీర్చిదిద్దాలి



**హైదరాబాద్, అక్టోబరు 7 :**

పెట్టుబడులను ఆకర్షించేందుకు సమన్వయంతో సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. ఇన్వెస్ట్ తెలంగాణ తొలి గవర్నింగ్ కౌన్సిల్ సమావేశాన్ని సీఎస్ సంజయ్ జాజు అధ్యక్షతన సచివాలయంలో (బుధవారం) నిర్వహించారు. తెలంగాణను దేశంలోనే అత్యుత్తమ పెట్టుబడి గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని మరింత బలోపేతం చేయాలని సీఎస్ ఆదేశించారు.

### తెలంగాణ ఉద్యోగులకు గుడ్‌న్యూస్..

# రెండు డీఏలు మంజూరు

**హైదరాబాద్, అక్టోబర్ 7:** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు సర్కార్ శుభవార్త చెప్పింది ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డీఏలు మంజూరు చేస్తూ రాష్ట్ర సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. జనవరి 2024 నుంచి డీఏ 33.67 శాతం నుంచి 37.31 శాతానికి పెంచింది. అలాగే జూలై 2024 నుంచి డీఏ 37.31 శాతం నుంచి 40.04 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా 2015 పే స్కేల్ ఉద్యోగులకు కూడా డీఏ 73.344 శాతం నుంచి 78.06 శాతానికి పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జూలై 2024 నుంచి 78.06 శాతం నుంచి 81.728 శాతానికి, 2020 పే స్కేల్ ఉద్యోగులకు డీఏ 37.31 శాతం నుంచి 40.04 శాతానికి పెంచింది. యూజీసీ, ఏఐసీటీఈ పే స్కేళ్ల ఉద్యోగులకు కూడా డీఏ పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2016 పే స్కేల్ ఉద్యోగులకు డీఏ 46 శాతం నుంచి 50 శాతానికి, జూలై 2024 నుంచి డీఏ 50 శాతం నుంచి 53 శాతానికి పెంచింది.




అలాగే 2006 పే స్కేల్ ఉద్యోగుల కు డీఏ 230 శాతం నుంచి 239 శాతానికి, జూలై 2024 నుంచి 239 శాతం నుంచి 246 శాతానికి పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది.పెంచిన డీఏ అక్టోబర్ 2026 జీతంతో కలిపి నవంబర్ 1న చెల్లించనున్నట్లు ఉత్తర్వులో పేర్కొంది. జనవరి 2024 నుంచి సెప్టెంబర్ 2026 వరకు ఉన్న డీఏ బకా యిలను 33 వాయిదాల్లో ప్రభుత్వం చెల్లిం చనుంది. అదే విధంగా జూలై 2024 నుంచి సెప్టెంబర్ 2026 వరకు ఉన్న డీఏ బకాయి లను 27 వాయిదాల్లో చెల్లింపులు జరుపనుంది. డీఏ జీపీఎఫ్ ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది.

## ముదాం శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన
## డి సి సి వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్



చేగుంట, అక్టోబర్ 07 మెదక్ టుడే న్యూస్
చేగుంట మండలం పెద్దశివనూరు గ్రామంలో ఇటీవల మాజీ జెడ్పీటీసీ ముదాం శ్రీనివాస్ తండ్రి మరణించిన విషయం తెలుసుకొని, వారి కుటుంబాన్నిపరామర్శించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి వైస్ ప్రెసిడెంట్, చేగుంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, వడియారశే మాజీ సర్పంచ్ రజనకు ప్రవీణ్ కుమార్.
ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, ధైర్యం గా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో కర్నాల్ పల్లి ఎల్లమ్మ టెంపుల్ చైర్మన్ రాములు గౌడ్, డీసీసీ కార్యదర్శి బుద్ద భాగ్యరాజ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి జూకంటి రాజాగౌడ్ తది తరులు పాల్గొన్నారు.

## దసరా వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన
## మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



- అమీన్‌పూర్ పెద్ద చెరువు వద్ద ఘనంగా బతుకమ్మ రావణ దహనం ఉత్సవాలు
- గ్రామ పెద్దలతో కలిసి పరిసరాల పరిశీలన

అమీన్‌పూర్, అక్టోబర్ 07:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి
దసరా, బతుకమ్మ ఉత్సవాల నేపథ్యంలో అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి గ్రామ పెద్దలతో కలిసి స్థానిక పెద్ద చెరువు పరిసరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పండుగ రోజుల్లో భకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేపట్టాల్సిన ఏర్పాట్లపై ఆయన స్థానిక నాయకులు, పెద్దలతో చర్చించారు. ఈ సందర్భంగా తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ, గత ఎన్నో ఏళ్లుగా అమీన్‌పూర్ పెద్ద చెరువు ప్రాంగణంలో బతుకమ్మ ఉత్సవాలు, దసరా పర్వదినాన నిర్వహించే రావణ దహనం కార్యక్రమం ఎంతో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని గుర్తుచేశారు. ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, ఈ ఏడాది కూడా ప్రజలంతా కలిసికట్టుగా, ఉత్సాహంగా వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఉత్సవాలకు భారీ సంఖ్యలో తరలివచ్చే ప్రజలు, మహిళలకు తగిన భద్రత, లైటింగ్, పారిశుధ్యం తదితర మౌలిక సదుపాయాలు కల్పించేలా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమష్టిగా వ్యవహరించి ఉత్సవాలను విజయవంతం చేయాలని గ్రామ పెద్దలకు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, కొల్లూరి గోపాల్, కొల్లూరు యాదగిరి, నల్ల మధుసూదన్ రెడ్డి, కొండకల శీను, యాదగిరి, అమీన్‌పూర్ గ్రామ పెద్దలు, స్థానిక ప్రముఖులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఆగండి...ఆలోచించండి... అడుగు వేయండి



- అత్యాశే సైబర్ నేరగాడి ప్రధాన ఆయుధం
- తక్కువ పెట్టుబడి.అధిక లాభం అంటే సైబర్ మోసానికి సంకేతం
- తెలియని కాల్స్, లింకులు, ఆఫర్లకు స్పందించొద్దు
- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్

మెదక్,అక్టోబర్,7,మెదక్ టుడే న్యూస్:
భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ (మహా) ఆదేశాల మేరకు అక్టోబర్ 2026 నెలను నేషనల్ సైబర్ సెక్యూరిటీ అవేర్‌నెస్ మంత్‌గా నిర్వహిస్తున్న నేపథ్యంలో, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టి జి సి ఎస్ బి)సూచనల మేరకు మెదక్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ తెలిపారు. ఈసందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో సైబర్ క్రైమ్ అవగాహన పోస్టర్లను ఎస్పీ విడుదల చేశారు.గుర్తుతెలియని కాల్స్, మెసేజ్‌లు, లింకులు, అనుమానాస్పద ఆఫర్లకు స్పందించవద్దని సూచించా రు.పార్ట్‌టైమ్ జాబ్, లోన్ యాప్, ఆన్‌లైన్ షాపింగ్, పెట్టుబడులు, అధికారుల పేరుతో జరిగే ఇంపర్సనేషన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, ఓటిపి, ఏటీఎం పిన్, యూపీఐ పిన్ పాస్‌వర్డ్‌లను ఎవరితోనూ పంచుకోవద్దని హెచ్చరించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930కు ఫోన్ చేయడంతో పాటు https://cybercrime.gov.inలో ఫిర్యాదు చేయాలని సూచించారు. సకాలంలో సమాచారం అందిస్తే మోసపోయిన నగదును నిలిపివేసే అవకాశం ఉంటుందని తెలిపా రు.అక్టోబర్ నెలంతా పాఠశాలలు, కళాశాల లు, మార్కెట్లు, ప్రజలు అధికంగా గుమికూడే ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎస్పీ తెలిపారు.ప్రజలు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డీఎస్పీ సుభాష్ చంద్ర బోస్, ఆర్ఐ శైలందర్,సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## 'అగ్గిపెట్టె మచ్చ' అలియాస్ కిరణ్ కుమార్ మృతి



పాపులర్ కమెడియన్, యూట్యూబర్ 'అగిపెట్టె మచ్చ' అలియాస్ కిరణ్‌కుమార్ అనారోగ్యంతో మృతి చెందాడు. గత 4 రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న కిరణ్ కుమార్ తిరుపతిలోకి సిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడని అతని కుటుంబసభ్యులు తెలియజేశారు. తిరుపతికి చెందిన కిరణ్ కుమార్ యూట్యూబ్‌లో తనదైన స్టైల్ కామెడీ చేస్తూ 'అగ్గిపెట్టె మచ్చ'గా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు.
తీవ్ర అనారోగ్యంతో అక్టోబర్ 5న తిరుఎతిలోని స్విమ్స్ ఆస్పత్రిలో కిరణ్ కుమార్‌కు డాక్టర్లు వెంటిలేటర్‌పై చికిత్సనందించారు. కిరణ్‌కుమార్ చెప్పే వైలాగ్స్, ఎక్స్‌ప్రెషన్స్ తో నెట్టింట చాలా వీడియోలు, మీమ్స్ ట్రెండింగ్‌లో నిలుస్తూ మంచి నెట్టింట అతడికి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ తెచ్చి పెట్టింది. కిరణ్‌కుమార్ మృతి పట్ల నెటిజన్లు, ఫాలోవర్లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అతని కుటుంసభ్యులకు ప్రగాడ సానుభూతి తెలియజేశారు.

# మైనర్ బాలిక అంగీకారం చట్టబద్ధ సమ్మతి కాదు

- ప్రేమ పేరుతో బాలికపై లైంగిక దాడి.. నిందితుడికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష
- రూ.20 వేల జరిమానా
- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్



మెదక్,అక్టోబర్,7,మెదక్ టుడే న్యూస్:
మైనర్ బాలికను ప్రేమ పేరుతో మాయ మాటలు చెప్పి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడు నీలం కుమార్ (30)కు ఫాస్ట్‌ట్రాక్ పోక్సో కోర్టు ఏడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధించినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ తెలిపా రు.శంకరంపేట ఆర్ పోలీస్‌స్టేషన్ పరిధికి చెందిన 16 ఏళ్ల ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థినిని నిందితుడు ప్రేమిస్తున్నానని, ఎలాగైనా పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. అనంతరం బాలికను సంగారెడ్డిలోని తన స్నేహితుడి గదికి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆ తర్వాత నంది కందికి తీసుకెళ్లి అక్కడ ఇంటి యజమానికి తాము భార్యాభర్తలమని చెప్పి గదిని అద్దెకు తీసుకున్నారు.కొన్ని రోజుల తర్వాత వారి వద్ద ఉన్న డబ్బులు అయిపోవడంతో తిరిగి ఇంటికి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. అయితే ఇంటికి వెళితే కుటుంబ సభ్యులు కొడతారనే భయంతో పోలీసులను ఆశ్రయించాలని నిం యించుకున్నారు.ఈ క్రమంలో శంక రంపేట గ్రామ పరిధిలో రోడ్డుపక్కన ఆగి ఉన్న బాలిక, నిందితుడిని గమనించిన ఓ వ్యక్తి పోలీసులకు సమాచారం అందించా డు.బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అప్పటి శంకరంపేట ఆర్ ఎస్ఐ గౌస్ ఏప్రిల్ 2021లో కేసు నమోదు చేశారు. అప్పటి దర్యాప్తు అధికారి తూప్రాన్ డీఎస్పీ కిరణ్‌కు మార్ కేసును దర్యాప్తు చేసి కీలక సాక్ష్యా ధారాలను సేకరించారు. అనంతరం కేసు విచారణలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలయ్య బలమైన వాదనలు వినిపించారు. ప్రస్తుత శంకరంపేట ఎస్ఐ శివానందం సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు.పోలీసులు సమర్పి ంచిన సాక్ష్యాధారాలను, ఇరుపక్షాల వాదనల ను పరిశీలించిన ఫాస్ట్‌ట్రాక్ పోక్సో కోర్టు న్యాయమూర్తి ఆర్.ఎం.సుభావాలి నిందితుడు నీలం కుమార్‌కు ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.20 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.18 ఏళ్లలోపు బాలిక అంగీకారం చట్టపరమైన సమ్మతి కాదని ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ స్పష్టం చేశారు. ప్రేమ, పెళ్లి పేరుతో మైనర్లను మాయమాటలతో నమ్మించి లైంగిక దాడులకు పాల్పడే వారిపై పోక్సో చట్టం కింద కఠిన చర్యలు తప్పవన్నారు.
తల్లిదండ్రులు పిల్లల స్నేహాలు, కదలికలు, ఆన్‌లైన్ పరిచయాలపై అవగాహ న కలిగి ఉండాలని సూచించారు.పిల్లలతో స్నేహపూర్వకంగా మాట్లాడి సమస్యలను తెలుసుకోవాలని, అనుమానాస్పద పరిణా మాలను నిర్లక్ష్యం చేయవద్దన్నారు.బాలికలు, మహిళల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.ఈకేసులో కోర్టు లైజనింగ్ అధికారి ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ కృష్ణ గౌడ్, సీడీఓ శ్రీధర్‌గౌడ్, లీగల్ అడ్వైజర్ శ్వేత సహకరిం చారు. నింది తుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ అభినందించారు.

## బాక్సింగ్‌లో పటాన్‌చెరు చిన్నారుల సత్తా






- జిల్లా స్థాయిలో రెండు స్వర్ణాలు, ఒక రజతం కైవసం
- రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు
- నిరుపేద బాక్సర్ మైఖేల్‌కు ఎండీఆర్ ఫౌండేషన్ ఆర్థిక భరోసా: మాద్రి పృథ్వీరాజ్

పటాన్‌చెరు, అక్టోబర్ 07:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి
గ్రామీణ ప్రాంత క్రీడాకారులు పట్టుదలతో శ్రమిస్తే అద్భుత విజయాలు సాధించవచ్చని పటాన్‌చెరు చిన్నారులు నిరూపించారు. సిది పేటలో నిర్వహించిన జిల్లా స్థాయి బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పటాన్‌చెరు బీఎన్ఆర్ బాక్సింగ్ అకాడమీకి చెందిన బాలలు విశేష ప్రతిభ కనబరిచి పతకాల పంట పండించారు. ఈ పోటీల్లో గౌరీష్, మైఖేల్ అద్భుత ప్రదర్శనతో ప్రత్యర్థులను చిత్తు చేసి స్వర్ణ పతకాలు (బంగారు పతకాలు) సాధించగా, భవేష్ ప్రతిభ చూపి రజత పతకం (వెండి పతకం) కైవసం చేసుకున్నారు. జిల్లా స్థాయిలో సత్తా చాటిన ఈ ముగ్గురు బాక్సర్లు ఈ నెల 12వ తేదీన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు అర్హత సాధించారు.చెత్త బండి నడుపుతూ కొడుకును బాక్సర్‌గా తీర్చిదిద్దిన తండ్రిస్వర్ణ పతకం సాధించిన మైఖేల్ కుటుంబ నేపథ్యం పలువురిని కదిలిస్తోంది. ఇంద్రేశం పరిధిలోని వీకర్స్ సెక్షన్ కాలనీకి చెందిన మైఖేల్ తండ్రి నిరుపేద కుటుంబానికి చెందినవారై ఉండి, రోజువారీగా చెత్త బండి నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నప్పటికీ కుమారుడి ప్రతిభను, బాక్సింగ్ పట్ల ఉన్న ఆసక్తిని గుర్తించి అకాడమీలో చేర్పించి క్రీడాకారుడిగా ప్రోత్సహిస్తున్నారు. ఎండీఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుంది: మాద్రి పృథ్వీరాజ్రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు గౌరీష్, మైఖేల్, భవేష్ స్థానిక ప్రముఖులు, ఎండీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాద్రి పృథ్వీరాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారులను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. భూపాలపల్లిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు హాజరయ్యేందుకు నిరుపేద బాక్సర్ మైఖేల్‌కు అవసరమైన పూర్తి ఆర్థిక సహాయాన్ని ఎండీఆర్ ఫౌండేషన్ తరపున అందజేస్తామని పృథ్వీరాజ్ హామీ ఇచ్చారు.
ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. "పేదరికం ఎప్పుడూ ప్రతిభకు అడ్డంకి కారాదు. కష్టపడే తత్వం, పట్టుదల ఉంటే ఎంతటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహించవచ్చు. చెత్త బండి నడుపుకుంటూ కొడుకును క్రీడల్లో ప్రోత్సహిస్తున్న తండ్రి సంకల్పం ఎంతో ఆదర్శనీయం.
గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రతిభావంతులైన క్రీడాకా రులను వెలికితీసి, వారిని జాతీయ, అంతర్జా తీయ స్థాయిలో రాణించేలా చేయడమే ఎండీఆర్ ఫౌండేషన్ లక్ష్యం. ముగ్గురు చిన్నా రులు రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ విజయకేతనం ఎగురవేసి పట్టణానికి మంచి పేరు తీసుకు రావాలి" అని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కోచ్‌లు, క్రీడాకారుల తల్లిదండ్రులు, స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు.

# డీజీపీ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నియంత్రణపై దృశ్య సమీక్ష





మెదక్,అక్టోబర్,7,మెదక్ టుడే న్యూస్:
రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణ, రహదారి భద్రతను మెరుగుపరచడం, జీరో ఫాటాలిటీ లక్ష్య సాధనపై రాష్ట్ర డీజీపీ ( హెచ్ ఓ పి ఎఫ్) ఆధ్వర్యంలో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఇళంబరిది పాల్గొని రోడ్డు ప్రమాదాల పరిస్థితి, ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు.మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.జిల్లాలో ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలు, బ్లాక్ స్పాట్లు, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన వంటి అంశాలపై సమీక్షించారు. ప్రమాదాలకు ప్రధాన కారణాలను గుర్తించి, వాటి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రమాదాల నియంత్రణకు పోలీస్, రవాణా, ఆర్‌అండ్‌బీ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో సూచించారు. ముఖ్యంగా బ్లాక్ స్పాట్లను గుర్తించి అక్కడ హెచ్చరిక బోర్డులు, రోడ్ మార్కింగ్స్, తగిన లైటింగ్, ఇతర రహదారి భద్రతా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగించకపోవడం వంటి నిబ ంధనల ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరిం చాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలకు దారితీస్తున్న కారణాలను శాస్త్రీయంగా విశ్లేషించి, ప్రమాదాల పునరావృతిని అరిక ట్టేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు.అలాగే సేవ్ లైఫ్ ఫౌండేషన్ -- మార్గదర్శక్ వెబ్‌సైట్‌లో రోడ్డు ప్రమాదాలు, బ్లాక్ స్పాట్లు, ప్రమాదాలకు కారణాలు, చేపట్టిన నివారణ చర్యల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు.సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేస్తే ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు.ప్రజలు కూడా రహదారి భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని పోలీసులు సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ ధరించాలని, అతివేగానికి దూరంగా ఉండాలని కోరారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,ఐపీఎస్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సీఐలు జార్జ్, మహేష్ తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు, మరణాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక : డీజీపీ సి. వి. ఆనంద్



హైదరాబాద్ : సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్యను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం 100 జిల్లాలను గుర్తించి ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతోందని డీజీపీ సి. వి. ఆనంద్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా తెలంగాణలో ఏడు జిల్లాలను ఎంపిక చేశారని వెల్లడించారు.ఈ అంశంపై రవాణాశాఖ కమిషనర్ ఇలంబర్తితో కలసి డీజీపీ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో సేఫ్ ఫౌండేషన్ ప్రతినిధులు, ఎంపిక చేసిన ఏడు జిల్లాల కలెక్టర్లు, నాలుగు పోలీస్ కమిషనరేట్ల పోలీసు కమిషనర్లు, సంబంధిత యూనిట్ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.
ప్రతి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలు, మరణాలు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలు, ప్రమాదాలకు దారితీస్తున్న కారణాలు, ఏ సమయంలో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయన్న అంశాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని మార్గదర్శక్ పోర్టల్, డ్యాష్‌బోర్డులో నమోదు చేయాలని డీజీపీ సూచించారు. దేశంలో ఏటా 1.75 లక్షల మంది మృతిచెందుతుండగా, తెలంగాణలో 7 వేల మందికి పైగా రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నారని పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాల మరణాల్లో తెలంగాణ దేశంలో ఏడో స్థానంలో ఉందన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల్లో 48 కీలక ప్రమాద కారిడార్లు, నాలుగు లేదా అంతకంటే ఎక్కువ మరణాలు నమోదైన 230 ప్రాధాన్య-1 ప్రాంతాలు, 220 ట్రాఫిక్ ఉల్లంఘన ప్రాంతాలు, 183 కీలక పాదచారుల ప్రమాద ప్రాంతాలను గుర్తించామని వివరించారు.రోడ్డు ప్రమాదాల నివారణలో '4ఈ' విధానాన్ని అమలు చేయనున్నట్లు డీజీపీ తెలిపారు. ఎడ్యుకేషన్, ఇంజినీరింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎమర్జెన్సీ సపోర్ట్ అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. నవంబరు 3న చెన్నైలో జరగనున్న సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డీజీపీ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకున్న చర్యలు, రూపొందించిన కార్యాచరణ ప్రణాళికపై ప్రజెంటేషన్ ఇవ్వనున్నారని వెల్లడించారు.

# చిట్యాల మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా జయరపు శివ:



**చిట్యాల అక్టోబర్ 7 :**
చిట్యాల మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా చిట్యాల పట్టణానికి చెందిన జయారపు శివ ఎన్నికైనట్టు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పున్న కైలాష్ నేత బుధవారం ప్రకటించారు. ఈ సం దర్భంగా జయరపు శివ మాట్లాడుతూ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా తన నియామ కానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు పున్న కైలేష్ నేత,నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేము ల వీరేశం కు మరియు చిట్యాల మండల అధ్యక్షు లు జడల చిన్న మల్లయ్య పట్టణ అధ్యక్షులు ఎద్దులపురి కృష్ణ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు...

# నిజాయితీని చాటుకున్న సీపీఐ జిల్లా నాయకుడు అశోక్

## దొరికిన ఫోన్ చేర్యాల పోలీసులకు అందజేత

**చేర్యాల అక్టోబర్ 7 :** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ఓ గుర్తు తెలియని మొబైల్ ఫోన్ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ కు బుధవారం దొరికింది. అట్టి మొబైల్ ఫోన్ ను వెంటనే చేర్యాల పోలీసు స్టేషన్ కు తీసుకువచ్చి ఏఎస్ఐ సదాశివ రావు కు అప్పగించి నిజాయితీని చాటుకున్నాడు. మానవత్వంతో నిజాయితీ చాటుకున్న అశోక్ ను చేర్యాల పోలీసులు అభినందించారు. ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తి వివరాలను ఆరా తీయగా వేచరేణి గ్రామానికి చెందిన చామంతుల సుధాకర్ గా గుర్తించారు. యజమానిని స్టేషన్ కు పిలిపించి ఫోన్ అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

# సర్పంచ్ కృషితో ప్రభుత్వ విప్ సహకారంతో సమస్యల పరిష్కారం




**తుర్కపల్లి , అక్టోబర్ 7** తుర్కపల్లి మండలం దత్తాయ పల్లి గ్రామంలో ప్రమాదకరమైన ఇనుప విద్యుత్ స్తంభాల సమస్య గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ కృషితో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో పరిష్కారం అయ్యింది. మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించిన సందర్భంగా ట్రాన్స్ఫారం షిప్పింగ్, అవసరమైన కొత్త ట్రాన్స్ఫారం ప్రమాదకరంగా ఉన్న ఇనుప స్తంభాల సమస్యను గుర్తించారు. ఆయన ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ ఏఈ భిక్షపతి వెంటనే స్పందించారు. ఇందులో భాగంగా బుధవారం గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ ఆధ్వర్యంలో గ్రామంలో ట్రాన్స్ఫారం షిప్పింగ్ పనులు, ప్రమాదకరంగా ఉన్న 11 ఇనుప విద్యుత్తు స్తంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్త సిమెంటు స్తంభాలను వేయించడం జరిగింది. ఈ సమస్యను వెంటనే పరిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు, విద్యుత్ శాఖ ఏఈ భిక్షపతికి సహకరించిన ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు, నాయకులకు, గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ తెలిపారు. గ్రామంలో గత కొన్నాళ్లుగా ప్రజలను ఇబ్బంది పెడుతున్న ఇనుప విద్యుత్తు స్తంభాల సమస్యను ఎట్టకేలకు పరిష్కారం లభించిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు


# సర్పంచ్ కృషితో ప్రభుత్వ విప్ సహకారంతో సమస్యల పరిష్కారం






**తుర్కపల్లి , అక్టోబర్ 7** తుర్కపల్లి మండలం దత్తాయ పల్లి గ్రామంలో ప్రమాదకరమైన ఇనుప విద్యుత్ స్తంభాల సమస్య గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ కృషితో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో పరిష్కారం అయ్యింది. మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించిన సందర్భంగా ట్రాన్స్ఫారం షిప్పింగ్, అవసరమైన కొత్త ట్రాన్స్ఫారం ప్రమాదకరంగా ఉన్న ఇనుప స్తంభాల సమస్యను గుర్తించారు. ఆయన ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ ఏఈ భిక్షపతి వెంటనే స్పందించారు. ఇందులో భాగంగా బుధవారం గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ ఆధ్వర్యంలో గ్రామంలో ట్రాన్స్ఫారం షిప్పింగ్ పనులు, ప్రమాదకరంగా ఉన్న 11 ఇనుప విద్యుత్తు స్తంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్త సిమెంటు స్తంభాలను వేయించడం జరిగింది. ఈ సమస్యను వెంటనే పరిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు, విద్యుత్ శాఖ ఏఈ భిక్షపతికి సహకరించిన ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు, నాయకులకు, గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ తెలిపారు. గ్రామంలో గత కొన్నాళ్లుగా ప్రజలను ఇబ్బంది పెడుతున్న ఇనుప విద్యుత్తు స్తంభాల సమస్యను ఎట్టకేలకు పరిష్కారం లభించిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు


# మల్లేశంపల్లి అభివృద్ధికి ఎంపీ రఘునందన్‌రావు ప్రత్యేక చొరవ.

- **డ్రైనేజీలు, సీసీ రోడ్లకు రూ.10 లక్షలు.. రీడింగ్ రూమ్, పంచాయతీకి మరో రూ.10 లక్షలు.**
- **బోరు మంజూరు చేసి తాగునీటి సమస్యకు పరిష్కారం.. మాజీ సర్పంచ్ దార సత్యనారాయణ కృతజ్ఞతలు.**



**దౌల్తాబాద్ అక్టోబర్ 7** దౌల్తాబాద్ మండలంలోని మల్లేశంపల్లి గ్రామ అభివృద్ధికి మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు ప్రత్యేక చొరవ చూపుతున్నారని గ్రామ మాజీ సర్పంచ్, బీజేపీ సీనియర్ నాయకుడు దార సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడంతో పాటు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పనులు చేపడుతున్నందుకు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. మల్లేశంపల్లి గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిచేందుకు, అవసరమైన ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 10 లక్షల నిధులు మంజూరు చేసినట్లు దార సత్యనారాయణ తెలిపారు. దీంతో వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తగ్గడంతో పాటు గ్రామంలోని అంతర్గత రహదారులు మెరుగుపడే అవకాశం ఉందన్నారు. గ్రామ ప్రజలకు ఉపయోగపడేలా రీడింగ్ రూమ్ ఏర్పాటుకు, గ్రామపంచాయతీకి మరో రూ.10 లక్షల నిధులు మంజూరు చేయడం అభినందనీయమన్నారు.అలాగే గ్రామంలో తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని బోరు వేయించడం జరిగిందని తెలిపారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంతో పాటు గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులకు ప్రాధాన్యత ఇస్తూ ఎంపీ రఘునందన్‌రావు సహకరిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి నిధులు మంజూరు చేయడం వల్ల గ్రామంలో అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయని తెలిపారు.మల్లేశంపల్లి గ్రామ అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేసి మౌలిక వసతులను మరింతగా అభివృద్ధి చేయాలని ఎంపీని కోరుతున్నట్లు దార సత్యనారాయణ తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లినప్పుడు సానుకూలంగా స్పందించి అభివృద్ధి పనులకు సహకరిస్తున్నందుకు గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఓటు హక్కు పరిరక్షణ కోసం భారీ నిరసన ర్యాలీ

- **సర్ ప్రక్రియను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్,ఇండియా కూటమి పార్టీల ఆందోళన**
- **కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ బిష్టిబొమ్మ దగ్ధం చేశారు**





**రామగుండం (ప్రతినిధి )అక్టోబర్ 7:-**
ఓటు హక్కు పరిరక్షణ కోసం, సర్ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా చూడాలని డిమాండ్ చేస్తూ ఏఐసీసీ,టీపీసీసీ పిలుపు మేరకు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,54వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ ముస్తఫా ఆధ్వర్యంలో ఇండియా కూటమిలోని భాగస్వాములైన పార్టీలతో కలిసి బుధవారం గోదావరిఖని మెయిన్ చౌరస్తా నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు హాజరయ్యారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ఇండియా కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ఎన్నికల సంఘం తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు.ర్యాలీ అనంతరం కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఓట్ల సవరణ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించే పరిస్థితులు తలెత్తకుండా ఎన్నికల సంఘం పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని డిమాండ్ చేశారు.సర్ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని, ఓటర్ల జాబితాలో చోటుచేసుకున్న మార్పులు,తొలగింపులపై సమగ్రంగా విచారణ చేపట్టాలని కోరారు.అర్హత ఉన్న ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని స్పష్టం చేశారు.ఓటు హక్కు కేవలం ఎన్నికల్లో పాల్గొనే హక్కు మాత్రమే కాదని,అది ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్నారు.ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, నిష్పక్షపాతత్వం, జవాబుదారీతనం ఉండాలని, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి రాజకీయ జోక్యం,అన్యాయం లేదా అర్హులైన ఓటర్లకు నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిస్తే ప్రజాస్వామ్య ప్రక్రియకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని,ప్రతి ఓటరుకు తన ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించాల్సిందేనని నాయకులు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ,ఇండియా కూటమి నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని తెలిపారు.అలాగే సర్ ప్రక్రియపై తలెత్తుతున్న అనుమానాలు, అభ్యంతరాలు మరియు ఓటర్ల హక్కుల పరిరక్షణ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని నిరసనకారులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్పొరేటర్లు, ఇండియా కూటమిలో భాగస్వామ్య పార్టీలైన సిపిఐ, సిపిఐ (ఎం ఎల్)న్యూ డెమోక్రసీ,ఐఎన్టియుసి మరియు గంగ పుత్ర, ముదిరాజ్,యాదవ్,విశ్వ బ్రాహ్మణ,నాయి బ్రాహ్మణ, మాల,మాదిగ,మైనారిటీ, గౌడ,మిగతా కుల సంఘాల నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, ఇండియా కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్కారు బడులకు మహర్దశ

# కార్పొరేట్ స్థాయిలో ఆధునిక విద్య





- **రూ.74. 50 కోట్ల పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్, మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ శంకుస్థాపన**
- **గండిగూడెం, సుల్తాన్‌పూర్‌లలో పట్టణ ప్రాంత ఆదర్శ పాఠశాలల భవనాల నిర్మాణం**
- **వచ్చే విద్యాసంవత్సరానికే విద్యార్థులకు అందుబాటులోకి తెస్తాం: ప్రజాప్రతినిధులు**

**అమీన్‌పూర్, అక్టోబర్ 07:**
**(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన కార్పొరేట్ స్థాయి నాణ్యమైన ఉచిత విద్యను అందించడమే లక్ష్యంగా పటాన్‌చెరు నియోజకవర్గంలో విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ స్పష్టం చేశారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని గండిగూడెం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో రూ.25 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అదనపు తరగతి గదుల నిర్మాణం, అలాగే సుల్తాన్‌పూర్‌లో ఒక ఎకరం 10 గుంటల విస్తీర్ణంలో రూ.49.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న అత్యాధునిక క్యూర్ అర్బన్ రీజియన్ పాఠశాల భవన నిర్మాణ పనులకు బుధవారం ఉదయం వారు సంయుక్తంగా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్, నందారం నరసింహ గౌడ్ కలిసి మాట్లాడుతూ.. పటాన్‌చెరు నియోజకవర్గంలోని 9 డివిజన్ల పరిధిలో మొత్తం రూ.364 కోట్లతో క్యూర్ అర్బన్ రీజియన్ పాఠశాలలు, అదనపు తరగతి గదుల పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. విద్యారంగంలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు.నిర్మాణ పనులను నిర్దిష్ట గడువులోగా నాణ్యతతో పూర్తి చేసి, రాబోయే విద్యా సంవత్సరంలోగా విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను వారు ఆదేశించారు. కొత్తగా నిర్మిస్తున్న పాఠశాలల్లో విశాలమైన డిజిటల్ తరగతి గదులు, అధునాతన సైన్స్ ల్యాబ్‌లు, కంప్యూటర్ ల్యాబ్‌లు, లైబ్రరీ, ఆట స్థలాలు, పరిశుభ్రమైన తాగునీరు, మరుగుదొడ్లు వంటి పూర్తి స్థాయి వసతులు కల్పిస్తున్నామని వివరించారు. ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని రీతిలో ప్రభుత్వ బడులను తీర్చిదిద్ది, నిరుపేద వర్గాల విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే తమ సంకల్పమని వారు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి అమీన్‌పూర్ డివిజన్‌ను అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలబెడతామని నందారం నరసింహ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, మాజీ ప్రజాప్రతినిధులు రాజు, భాస్కర్ గౌడ్, అమీన్‌పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, ఈఈ శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ సుధాకర్, డీఈలు రాజు, వెంకటరమణ, ఏఈలు వరుణ్ రెడ్డి, శ్రీకాంత్, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగా 2 పోలీస్‌స్టేషన్లు, 3 శాంతి భద్రతల డివిజన్లు – ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్ పరిధిలో భారీ మార్పులు

**హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో భారీ మార్పులు చేపట్టింది. హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్ల పునర్‌వ్యవస్థీకరణ తర్వాత ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్ పరిధిలో మార్పులు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. 3 కొత్త శాంతి భద్రతల డివిజన్లు, 2 కొత్త పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుంది.దీంతోపాటు రెండు ట్రాఫిక్ జోన్లుగా ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్‌ను పునర్‌వ్యవస్థీకరించింది. 3 ట్రాఫిక్ డివిజన్లు, 3 ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్లు ఏర్పాటు చేసింది. అబ్దుల్లాపూర్‌మెట్ పీఎస్‌ను ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోని మహేశ్వరం జోన్‌లోకి మార్చింది. మొయినాబాద్, ఆమనగల్, కొత్తూరు పేర్లతో కొత్త శాంతిభద్రతల డివిజన్లను ఏర్పాటు చేసింది. అజీజ్‌నగర్‌లో కొత్త పీఎస్, మహేశ్వరం, షాద్‌నగర్, చేవెళ్ల పేర్లతో 3 కొత్త ట్రాఫిక్ డివిజన్లు ఏర్పాటు చేసింది.శంషాబాద్ పీఎస్ పేరు మార్పుశంషాబాద్ పోలీస్‌స్టేషన్ పేరును పెదషాపూర్?గా మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఠాణా పరిధిలోని కొన్ని ప్రాంతాలూ మారాయి. పెదషాపూర్ స్టేషన్‌ను షాద్‌నగర్ జోన్ కొత్తూరు డివిజన్, జోన్ పరిధిలోకి చేరుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గతంలో శంషాబాద్, ఆర్జీఐఏ పేర్లతో రెండు పీఎస్‌లు ఉండేవి. ఇప్పుడు ఆర్జీఐఏ పీఎస్‌ను శంషాబాద్‌గా పేరు మార్చింది. గ్రీన్ ఫార్మాసిటీ పీఎస్‌ను మీర్‌ఖాన్‌పేట్ పీఎస్‌గా మార్చింది.రెండు ట్రాఫిక్ జోన్లుగాఫ్యూచర్‌సిటీలో ఉన్న ట్రాఫిక్ జోన్‌ను ట్రాఫిక్–1, ట్రాఫిక్–2 పేర్లతో రెండు ట్రాఫిక్ జోన్లుగా ఏర్పాటు చేసింది. మొయినాబాద్, కొత్తూరు, ఆమనగల్ పేర్లతో 3 కొత్త ట్రాఫిక్ పీఎస్‌లు ఏర్పాటు చేసింది. షాబాద్, మొయినాబాద్, అజీజ్‌నగర్ ఠాణాలు మొయినాబాద్ ట్రాఫిక్ డివిజన్ పరిధిలోకి తీసుకొస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందిమూడు మహిళా పోలీస్‌స్టేషన్లకు అంకురార్పణనూతనంగా అజీజ్‌నగర్ ఠాణా ఏర్పాటైంది. మొయినా బాద్ పరిధిలోని కొన్ని ప్రాంతాలను ఈ ఠాణా పరిధిలోకి తీసుకొచ్చారు. జోన్‌కు ఒకటి పీఎస్‌ను మీర్‌ఖాన్‌పేట్ పీఎస్‌గా మార్చింది.రెండు ట్రాఫిక్ చొప్పున మహేశ్వపీఎస్‌ను మీర్‌ఖాన్‌పేట్ పీఎస్‌గా మార్చింది.రెండు ట్రాఫిక్ రం, చేవేళ్ల, షాద్‌నగర్ పేర్లతో మూడు మహిళా పోలీస్‌స్టేషన్లకు అంకురార్పణ చేశారు. అబ్దుల్లాపూర్‌మెట్ ఠాణా ప్రస్తుతం మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో ఉంది. దాన్ని ఫ్యూచర్‌సిటీ పరిధిలోని మహేశ్వరం జోన్‌లోకి తీసుకొచ్చింది. అబ్దుల్లాపూర్‌మెట్ పరిధి పూర్తిగా మారింది. గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్‌స్టేషన్?కు మీర్‌ఖాన్‌పేటగా పేరు పెట్టారు.

## నా వీడియోలను మార్ఫింగ్ చేశారు: బీఆర్ఎస్‌పై భువనగిరి ఎంపీ చామల కిరణ్ ఫైర్



**హైదరాబాద్:** తెలంగాణలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరుకుంది. తాజాగా, తనపై బీఆర్ఎస్ నేతలు సోషల్ మీడియా వేదికగా ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని భువనగిరి కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులపై తాను వ్యతిరేకంగా మాట్లాడినట్లు తన వాయి స్‌ను, వీడియోలను ట్యాంపరింగ్ చేసి సర్క్యులేట్ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.ఢిల్లీలో మీడి యాతో మాట్లాడిన చామల... బీఆర్ఎస్ నేతల పదేళ్ల అక్రమాస్తులను తాను బయటపెడు తున్నం దుకే ఇలాంటి నీచ రాజకీయాలకు పాల్పుడుతున్నారని ధ్వజమెత్తారు. "బీఆర్ఎస్ నేతల అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే నాపై కక్షగట్టి మార్ఫింగ్ వీడియోలతో దాడి చేస్తున్నారు. ఈ కుట్రల వెనుక ఉన్న వారిపై కచ్చితంగా కేసులు పెడతాను" అని ఆయన హెచ్చరించారు.ఈ ఘటనపై టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చనగాని దయాకర్ కూడా స్పందించారు. ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డిపై మార్ఫింగ్ వీడియోలు సృష్టించిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే ఈ ఆరోపణలపై బీఆర్ఎస్ పార్టీ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పందన రాలేదు. తెలంగాణ రాజకీయాల్లో మార్ఫింగ్ వీడియోల వివాదం మరోసారి చర్చనీయాంశంగా మారింది.

## ఎస్సీ రోస్టర్‌లో మార్పులు చేస్తే ఉద్యమిస్తాం.. మంద కృష్ణ మాదిగ హెచ్చరిక



**హైదరాబాద్:** ఎస్సీ రోస్టర్ పాయింట్లలో మార్పులు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తే తీవ్రంగా వ్యతిరేకిస్తామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణలో జనాభా ప్రాతిపదికన మాదిగలకు తగిన వాటా దక్కలేదని అన్నారు.ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఎదుట మంగళవారం రాత్రి జరిగిన ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రతినిధుల సదస్సులో ఆయన మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్లను పెంచి, వర్గీకరణకు అనుగుణంగా మాదిగలకు 14 శాతం వాటా కల్పించాలని డిమాండ్ చేశారు.సీఎం హామీ అమలు చేయాలిజనాభా లెక్కలు పూర్తయిన తర్వాత ఎస్సీ రిజర్వేషన్లను పెంచుతామని సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని మంద కృష్ణ కోరారు. ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత రోస్టర్ సవరణ పేరుతో మరో వివాదానికి తెరతీయడం సరికాదన్నారు.ఐక్యంగా ఉద్యమిద్దాంకుల వివక్ష నిర్మూలన, సామాజిక న్యాయం కోసం మాలలు సహా అన్ని సామాజిక వర్గాలు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో 15 శాతం నిధులు కేటాయించాలని కోరారు. సంక్షేమ హాస్టళ్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యారంగ సమస్యలపై వచ్చే మార్చిలో 'ఛలో హైదరాబాద్' కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు అగ్రవర్ణాల్లోని పేదలను కలుపుకుని సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతల నిర్మూలన కోసం ఉద్యమాలను కొనసాగిస్తామని మంద కృష్ణ తెలిపారు.

# దసరాకు సొంతూళ్లకు వెళ్లేవారికి గుడ్‌న్యూస్ – ఆర్టీసీ బస్సు మీ ఇంటికే వస్తుంది



**హైదరాబాద్:** సెలవులు వస్తున్నాయంటే విద్యార్థుల్లో ఎక్కడా లేని ఉత్సాహం వచ్చేస్తుంది. ఇంటికి వెళుతున్నామనే సంతోషం ఒకవైపు ఉంటే, సెలవుల కారణంగా వాహనాల రద్దీపై ఆందోళన మరోవైపు ఉంటుంది. ఈ నేపథ్యంలోనే విద్యార్థులు తమ వస్తువులతో ప్రయాణాలు చేస్తూ అవస్థలు పడుతుంటారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ఆర్టీసీ విద్యార్థులకు శుభవార్త చెప్పింది. హైదరాబాద్ నగరం పరిధిలోని వసతిగృహాల్లో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులు, దసరా సెలవులకు తమ స్వస్థలాలకు వెళ్లేందుకు ఆర్టీసీ ప్రత్యేక రవాణా సౌకర్యాలను ఏర్పాటు చేసింది. ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.వినోద్ కుమార్ మంగళవారం వెల్లడించారు. విద్యార్థులు ఉండే వసతి గృహ ప్రాంతాలు, కళాశాలల నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. అంతేకాకుండా వివిధ గేటెడ్ కమ్యూనిటీలు, కాలనీలు, టౌన్‌షిప్‌లలో నివసించేవారికి వారి ప్రాంతానికే ప్రత్యేక బస్సులు పంపుతామన్నారు. అయితే కనీసం 30 మంది ప్రయాణికులు ఉండాలన్నారు.ఈ నంబర్లకు సంప్రదించండిబీరంగూడ, కూకట్‌పల్లి, లింగంపల్లి, గచ్చిబౌలి, పటాన్?చెరు, దుండిగల్, మియాపూర్, మాదాపూర్, బాలానగర్ నివాసితులు కూకట్‌పల్లి డివిజన్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ (డీఆర్ఎం) 99562 26148 ను సంప్రదించాలి.మల్కాజిగిరి, రేతిఫైల్, ఉప్పల్, సికింద్రాబాద్, ఏఎస్‌రావు నగర్, తార్నాకలో నివాసం ఉంటున్నవారు సికింద్రా బాద్ డీఆర్ఎంను – 99592 26142 సంప్రదించాలి.కళాశాలలకు, పాఠశాలలకు సెలవులు ఇచ్చే సందర్భాల్లో విద్యార్థులు తమ స్వగ్రామాలకు వెళ్తుంటారు. అయితే రైళ్లు, బస్సుల రద్దీ కారణంగా అనేక ఇబ్బందుకు పడుతూ తమ గ్రామాలకు చేరుకుంటారు. గతంలో ఈ తరహా సదుపాయాలు కరవై విద్యార్థులు అవస్థలు ఎదుర్కొన్నారు. ప్రయాణ రద్దీని దృష్టిలో ఉంచుకొని తమ ఊళ్లకు వెళ్లకుండా నగరంలోనే అనేకమంది విద్యార్థులు ఉండిపోయేవారు. ఆర్?టీసీ తీసుకున్న ఈ నిర్ణయంతో విద్యార్థులకు మేలు చేసే అవకాశం ఉంది.

# హైదరాబాద్ లో 30 మంది ముస్లిం ఓటర్ల తొలగింపు యత్నం.. బీజేపీ ఏజెంట్‌పై కేసు



**హైదరాబాద్:** హైదరాబాద్‌లో ఓటర్ల జాబితా నుంచి 30 మంది ముస్లింల పేర్లను అక్రమంగా తొలగించేందుకు ప్రయత్నించారనే ఆరోపణలపై బీజేపీ బూత్ లెవల్ ఏజెంట్‌పై కేసు నమోదైంది. ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో చోటుచేసుకున్న ఈ ఘటన రాజకీయంగా కలకలం రేపుతోంది.వివరాల్లోకి వెళితే, ముషీరాబాద్ నియోజకవర్గంలోని సూర్య నగర్ పోలింగ్ స్టేషన్ నెం. 210 పరిధిలో ఎస్. బాలచందర్ అనే బీజేపీ బూత్ ఏజెంట్, 30 మంది ఓటర్ల పేర్లను తొలగించాలని కోరుతూ సెప్టెంబర్ 28న ఫారం–7 దరఖాస్తులను సమర్పించారు. బాధితులంతా ముస్లిం వర్గానికి చెందినవారే. అధికారులు వాటిని మూకుమ్మడిగా స్వీకరించేందుకు నిరాకరించడంతో, అతను ఆ పత్రాలను అక్కడే వదిలివెళ్లినట్లు తెలుస్తోంది.ఈ ఘటనపై ముషీరాబాద్ నియోజకవర్గ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్ఓ) టి. ప్రవీణ్ కుమార్ చిక్కడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. క్షేత్రస్థాయిలో ఎన్నికల అధికారులు జరిపిన విచారణలో ఆ 30 మంది ఓటర్లు వారి చిరునామాల్లోనే నివసిస్తున్నట్లు నిర్ధారణ అయింది. దీంతో, దురుద్దేశంతోనే బాలచందర్ ఈ చర్యకు పాల్పడ్డారని ఈఆర్ఓ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు బాలచందర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ ఘటనపై కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు తీవ్రంగా స్పందించాయి. దీని వెనుక పెద్ద కుట్ర ఉందని, దీనిపై సిట్ విచారణ జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. మరోవైపు, ఈ ఆరోపణలను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఖండించారు. తెలంగాణలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఫారం–7 దుర్వినియోగంపై నమోదైన తొలి ఎఫ్ఐఆర్ ఇదే కావడం గమనార్హం.

## అక్రమమని తేలితే ముక్కు నేలకు రాసి క్షమాపణ చెబుతా



**మహబూబ్ నగర్ :** అక్రమంగా ఆస్తులు సంపాదించినట్లు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు చేస్తున్న ఆరోపణలను బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ) తిప్పికొట్టారు. తాను అరగుంట భూమిని అక్రమంగా సంపాదించినట్లు రుజువు చేస్తే ముక్క నేలకు రాసి క్షమాపణ చెబుతానని మంత్రులకు సవాలు విసిరారు.పాల మూరు జిల్లాలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వందలాది ఎకరాల భూమిని సంపాదించారని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మూడు సంవత్సరాలైన కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలు నేటికి రుజువు చేయలేక పోయారని విమర్శించారు. వృతిరేక ప్రచారాలు చేస్తే చట్టబద్ధంగా ఎదుర్కుంటా మని హెచ్చరించారు.పానగల్ వ్యవసాయ క్షేత్రం తన కష్టార్జితమని వెల్లడించారు. 663 సర్వే నంబర్ ఉబేద్దుల కొత్వాల్ చెందినదని, ఇందులో అధికారులపై ఒత్తిడి చేసి మా అమ్మాయికి చెందిన అరగంట అక్రమమని తేల్చారని ఆరోపించారు. ప్రభుతంపై నిత్యం పోరాడుతున్న తనపై వ్యక్తిగత కక్షకు పాల్పడుతున్నారు. అన్ని ఆస్తులు బహిరంగ పరుస్తా. మీకు చేతనైతే మీడియా సాక్షిగా తనపై చేసిన భూ ఆక్రమణలు రుజువు చేయాలని డిమాండ్ చేశారు. అసూయా, కుయుక్తులతో రాజకీయ మనుగడకు తావు లేదని, దమ్ముంటే ఛాలెంజ్ స్వీకరించి బహిరంగ చర్చకు సిద్ధం కావాలని మంత్రులకు సూచించారు.

## విద్యుత్ కోతలపై రాయపోల్ మండలంలో రైతుల ధర్నా



రాయపోల్ అక్టోబర్ అక్టోబర్ 7: వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడుతున్నా యని ఆరోపిస్తూ రైతులు ఆందోళనకు దిగారు. విద్యుత్ కోతలను నిరసిస్తూ సిద్ధిపేట జిల్లా రాయపోల్ మండలం చేగుంట--గజ్వేల్ ప్రధాన రహదారిపై రైతులు బైఠాయించి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. గుర్రాల సోఫా, వీరనగర్ చౌరస్తాల వద్ద రైతులు పెద్ద సంఖ్యలో చేరుకునిప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ నినాదాలు చేశారు. అలాగేవిద్యుత్ శాఖకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.వ్యవసాయానికి అవసరమైన సమయంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంటలకు నీరు అందించేందుకు విద్యుత్ కోసం ఎదురు చూడాల్సి వస్తోందని, గంటల తరబడి కోతలు విధిస్తుండటంతో సాగు తీవ్రంగా దెబ్బతింటోందని పేర్కొన్నారు. చేతికొచ్చిన పంటలు విద్యుత్ సరఫరా లేక నష్టపోయే పరిస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించే వరకు కదిలేది లేదని స్పష్టం వ్యవసాయానికి నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేశారు.విద్యుత్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని స్పష్టమైన గజ్వేల్ ప్రధాన రహదారిపై ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోయాయి. స్థానిక ఎసమస్య పరిష్కారంపై స్పష్టమైన హామీ వచ్చే వరకు ఆందోళన కొనసాగిస్తామని రైతులు స్పష్టం చేశారు.

# తెలంగాణలో నీరో రాజ్యం కంటే దారుణ పరిస్థితులున్నాయి




**హైదరాబాద్:** కరెంట్ కోసం పవర్ స్టేషన్ల దగ్గర ధర్నాలు చేస్తున్నారు. జాతీయ రహదారులను దిగ్బంధిస్తున్నారు. పొట్టకొచ్చిన చేను ఎండిపోతున్నదని రైతులు పొగిలి పొగిలి ఏడుస్తున్నరని.. ముఖ్యమంత్రికి ఇవేవీ పట్టవు.. ఇవేవి వినబడవని శాసన మండలి బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు.తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి పాలనలో ప్రజల బ్రతుకులు ప్యారడైజ్ సినిమాలో మాలిక్ చేతిలో సవారీల బ్రతుకుల్లా మారాయని తెలంగాణలో నీరో రాజ్యం కంటే దారుణ పరిస్థితులు ఉన్నాయి. కేసీఆర్‌పైన నిరంతరం విషం చిమ్ముతున్నారని అన్నారు. ఢిల్లీకి సూట్ కేసులు ప్రతిపక్షంపై కేసులు.. రాష్ట్రంలో శాంతిభద్రతలు దారుణంగా ఉన్నాయని.. పోలీసులు ప్రతిపక్ష నేతల ఇళ్ల వద్ద బందీలుగా మారారు. కాంగ్రెస్ నేతల బౌన్సర్లలాగా పోలీసులు వ్యవహరిస్తున్నారని అన్నారు.బీఆర్ఎస్ నేతల రిమాండ్ ను కోర్టులు రిజెక్ట్ చేస్తున్నాయి. రాష్ట్రంలో బరితెగింపు పాలన నడుస్తోందని దేశపతి శ్రీనివాస్ ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ ఢిల్లీలో బారికేడ్లు ఎక్కి నిరసన చేస్తున్నారు. ఢిల్లీలో బడే భాయ్ మోదీ కేసులు పెట్టలేదు. ఇక్కడ చోటే భాయ్ కేడీ అరెస్టులు చేస్తున్నారు.. మెడికవర్ హాస్పిటల్ ముందు ఫ్లెక్సీలు పెడితే అరెస్ట్ చేస్తారా..? కేసీఆర్ ఫామ్ హౌస్‌పై ఫ్లెక్సీలు పెట్టిన వారిపై చర్యలు ఎందుకు తీసుకోరని ప్రశ్నించారు. బ్యూరో క్రాట్ ఫిర్యాదు చేస్తే అరెస్టు చేస్తారా..? అని దేశపతి శ్రీనివాస్ ప్రశ్నించారు.మూడేళ్లలో కాంగ్రెస్ చేసిన ఘనత శూన్యం..లిక్కర్ తయారీకి నీళ్ల కరువు లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు అంటున్నారు. తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్‌పై వ్యక్తిత్వ హననానికి పాల్పడలేదా...? లేని రంకులు అంటగట్టి కుటుంబాన్ని ఇబ్బంది పెట్టలేదా..? మూడేళ్లలో కాంగ్రెస్ చేసిన ఘనత శూన్యమని.. ప్రజాస్వామ్యం 7వ గ్యారెంటీ అని చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు నిర్బంధాలు కొనసాగిస్తోంది. కేసీఆర్ నిరంకుశ పాలన నడుస్తోందని కొంతమంది మేధావులు అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఏమైనా పాలంకుశ పాలన నడుస్తోందా...? రేవంత్ రెడ్డికి సమయం దగ్గర పడిందన్నారు.రేవంత్ రెడ్డి సీఎంగా, హోంమంత్రిగా, మున్సిపల్ మంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా నీ పరిస్థితి ఏంటి..? అని దేశపతి శ్రీనివాస్ ప్రశ్నించారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..